కార్డుకథలు.

సూ॥ సా॥ • యన్. వి. యస్. ప్రసాదరావు
రేడియో.

## ఊరకుక్క

తిండిలేక, ఎముకల బొమికై, ఊరకుక్క గాడై, ఊరిమీదపడి బ్రతుకుతున్నాడు.

వాడవాడలా తిరిగేడు. సందుగొందులా చూచేడు. కలవారి గుమ్మాలనెక్కేడు.

కానీ, కానీ దొరకలేదు. కడుపుమాడి పోతుంది.

అంతఃపురాల పెంపుడు కుక్కల చూచేడు. ఏమిభోగం!! దొరసానుల తొడల మీద కూడా వాటికి స్థానముందికదా!

తానేమో ఊరకుక్కట! ఉడికింది హృదయం. కాని ఊరకుక్క గుమ్మా లెక్కితే, 'చీ'! అనరూ!!

తోకముడిచి గుమ్మాలంట వల్లగాజాలక తిరిలేదు.

చెయ్యిజాస్తే చిల్లిలేదంటారు. 'బాబూ' అంటే; 'నేను నీ బాబునుకానురా' అని నవ్వు కుంటారు తుంటరిమూక.

కడుపు గంటకొడుతోంది. మంట లేస్తుంది.

ఎంగిలాకుల వెతికినాడు కొన్ని మెతుకులు కతకడానికి; కాని ఈ కాలిరోజుల్లో ఆకుల్లో బోటులే మిగిలేయి!

అదో! పడవతల ఎంగిలాకు. పరి గెట్టేడు.

అట్నుంచి రివ్వున బాణంలా మొరు గుతో ఒకకుక్క వచ్చిపడ్డది.

కుక్కకన్నా ముందు ఆకునందు కున్నాడు.

కుక్క కలియబడ్డది.

పెనిగేడు.

కుక్కకరిచింది. రక్కింది. రక్తాలుకారి నాయి.

వాలుడు పడిపోయేడు.

కుక్క ఆకలి తీరింది.

చచ్చింది మానవశునకం.

పోతూంది, అటు ఇటు చూడక, చలిచంక, ముందుచూపుతో, మహాలోక మానవ'కారవాన్!'

## దాంపత్యం!

కాలవగట్టునేపోతున్నాను. ఒక జాలరి చేపలుపట్టుతున్నాడు. ఒక పడుచుపిల్ల అతని ప్రక్కనేఉంది. అతనిపెళ్ళాం అనుకుం టాను. చాలా కులాసాగా కనపడ్డారు. ఒంటరి జీవితం గడిపేవాళ్ళకు అసూయ కలగటంలో ఆశ్చర్యమేముంది!

ఇంకా కొంచెం ముందుకుసాగాను. ఇద్దరు స్త్రీపురుషులు కలిసి ఒకళ్ళకొకళ్ళు తగు లుతూ నవ్వుతూ వస్తున్నారు. ఆ అమ్మాయి చేత్తో ఒకమూట పుచ్చుకుంది. ఆ అబ్బాయి (వాళ్ళకుర్రాడనుకుంటాను) ఒక కుర్రాడిని బుజాలమీద ఎక్కించుకున్నాడు. నవ్వుతూ కులాసాగా వచ్చేవాళ్ళల్లా నన్నుచూచి కొంచెం బిడియపడ్డారు.

నావెంటఉన్న మిత్రుడితో "దాంపత్య జీవనం చాలామధురంగా ఉంటుందోయి" అన్నాను.

"అయితే ఇంకా ఆలస్యం ఎందుకు, నువ్వుకూడా ఒక ఇంటివాడివికా" అన్నాడు.

ఆది ఆనాడు.

ఈనాడు మా ఆవిడ గాజులమోతతో 'టీ' అందిస్తూఉంటే ఎంతమాధుర్యంగాఉంది, మా దాంపత్యజీవనం! దాంపత్యజీవితం ఎంత మాధుర్యంగా ఉంటుంది!

—యన్. వి. యస్. ప్రసాదరావు.

## చెప్పుల బేరం

చెప్పులుబాబూ'

'ఎంత'

"రూపాయిన్నర బాబూ"

'ఒక్కరూపాయి కిస్తావా'

'బాబు మాకు గిట్టదు'

'సరే యిస్తే ఒక రూపాయికియ్యి లేక పోతేవద్దు' అన్నాడు రామరావు ఆ మాదిగ వానితో. సరేనని చెప్పులషాపుకు వెళ్ళాడు. అక్కడ షాపుఅధికారి ఒక కుర్చీచూపి కూర్చోమన్నాడు. రామారావు కూర్చున్నాడు.

'ఏమి కావాలిసార్'

'చెప్పులు'

సరియని ఆయన ఒక జత చెప్పులు తీసుకువచ్చాడు. రావుచేత తొడిగించాడు. అవి రామారావు కాలికి సరిపోయినవి.

వాటిని తీసుకొని కాగితములో చుట్టి రామారావు చేతికి బిల్లు చెప్పులిచ్చేడు. రామా

నెలరోజులకే ఆ చెప్పులు అరిగిపోయి నవి. రామారావు మళ్ళీ చెప్పులు కొందామనే ఉద్దేశముతో బజారు బయలుదేరాడు. పోయిన సారి కాన్పించిన చెప్పులవాడే కనిపించి 'చెప్పులు బాబూ' అన్నాడు.

'ఎంత' అన్నాడు రామారావు

"రూపాయిన్నర"

సరేనని అవితీసుకున్నాడు.

కంపెనీకివెళ్ళి పోయినసారి ఇచ్చిన చెప్పులజత ఖరీదు ఎంతఅని అడిగాడు.

'3-15-0' సార్ అని అధికారి జవా బిచ్చాడు.

'ఏమండి పోయినసారి 2-15-0 కే యిచ్చారు. అంటూ ఆశ్చర్యం పోయాడు.

"యుద్ధధరలు సార్" అన్నాడా యజమాని.